శ్రేష్ఠకు 24 మంది గురుకుల విద్యార్థులు ఎంపిక

తాడేపల్లిగూడెం: పెదతాడేపల్లిలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు స్కీమ్ ఫర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఎస్‌సి స్టూడెంట్స్ ఇన్ హైస్కూల్ టార్గెటెడ్ ఏరియా (శ్రేష్ఠ)కు మొదటి విడతలో 24 మంది ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ బి.రాజారావు తెలిపారు. మంగళవారం శ్రేష్ఠకు ఎంపికైన విద్యార్థుల అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారావు మాట్లాడుతూ ఎస్‌సి విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి ప్రయివేటు పాఠశాలల్లో సీట్లు కల్పించి చదివించడం శ్రేష్ఠ ముఖ్యోద్దేశమన్నారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషల్ జస్టిస్ ఎంపవర్‌మెంట్ ఆధ్వర్యాన నిర్వహించే పరీక్షలో దేశవ్యాప్తంగా మూడు వేల మందికి అవకాశం లభిస్తుందన్నారు. సోమవారం జరిగిన మొదటి విడత పరీక్షల్లో 24 మంది విద్యార్థులు అర్హత సాధించడం అభినందనీయమన్నారు. వీరికి వివిధ రాష్ట్రాల్లోని ప్రయివేటు పాఠశాలల్లో సీట్లు లభిస్తాయని తెలిపారు. అనంతరం ప్రిన్సిపల్ రాజారావును విద్యార్థుల తల్లిదండ్రులు సత్కరించారు. సీట్లు సాధించిన విద్యార్థులను డిసిఒ ఎస్.భారతి, ప్రిన్సిపల్ రాజారావు, వైస్ ప్రిన్సిపాల్ బి.ప్రతాప్, స్కూల్ కమిటీ ఛైర్మన్ ఆర్.శ్రీను, ఉపాధ్యాయులు అభినందించారు.

తగ్గిన వరద.. మిగిలిన బురద..!

ముంపు నుంచి తేరుకుంటున్న లంకలు

ప్రజాశక్తి - ఆచంట

వరద గోదావరి శాంతించడంతో లంకల గ్రామాలు ముంపు నుంచి తేరుకుంటున్నాయి. మంగళవారం సాయంత్రం నాటికి వశిష్ట గోదావరి వరద గణనీయంగా తగ్గింది. దీంతో అధికార యంత్రాంగంతోపాటు లంక గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ముంపు బారిన పడిన పెదమల్లం పంచాయతీ పరిధి ఆనగార్లలంక, పెదమల్లంలంక, కోడేరు పంచాయతీ పరిధి పల్లిపాలెం, అయోధ్యలంక పంచాయతీ పరిధి అయోధ్యలంక, పుచ్చల్లంక, మర్రిమూల, రాయిల్లంక, నకిడిలంక, పెద్దపేట, కోడేరు పంచాయతీ పరిధి పల్లిపాలెం, భీమలాపురం పంచాయతీ పరిధి కాపులపాలెం

యలమంచిలి: ముంపు నుంచి బయటపడిన పూరిల్లు

కాలనీలు తేరుకుంటున్నాయి. పెదమల్లం, కోడేరు, భీమలాపురం పుష్కరఘాట్లు ముంపు నుంచి బయటపడ్డాయి. అయితే లంక గ్రామాలకు ఇంకా అధికారులు రాకపోకలను పునరుద్ధరించలేదు. లంక గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా వైద్యసిబ్బంది, గ్రామ పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టారు. తహశీల్దార్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సహాయక చర్యలు సాగుతున్నాయి. ముంపునకు గురైన లంక రహదారుల్లో వరద నీరు తగ్గింది. అయితే రహదారులపై పెద్దఎత్తున బురద పేరుకుపోయింది. దీంతో లంక గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెదమల్లంలోని మాచేనమ్మ ఆలయం, పర్యాటక కేంద్రం, కోడేరు అపరకర్మల భవనం ముంపు నుంచి బయటపడ్డాయి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలు కొనసాగుతున్నాయి.

వెంటాడుతున్న పశుగ్రాసం కొరత

లంక గ్రామాల్లోని రైతులు పశుగ్రాసం కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లంక భూములు పూర్తిగా నీట మునగడంతో పశువులకు పశుగ్రాసం కొరత ఏర్పడిందని లంక గ్రామాల రైతులు వాపోతున్నారు. పశువులకు అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే టీకాలు వేసినట్లు మండల పశువైద్యాధికారి ఫణికుమార్ తెలిపారు. అనంతరం ప్రభుత్వం ఉచితంగా అందజేసిన పశువుల దాణాను లంక గ్రామాల రైతులకు అందజేశారు.

చేతికొచ్చిన పంట వరద పాలు

వశిష్ట గోదావరి ఉగ్రరూపంతో మండలంలో లంక గ్రామాల్లో పంటలు నీట మునగడంతో రైతుల గగ్గోలు పెడుతున్నారు. గోదావరి

కోడేరులో బురదతో నిండిన పచ్చిమిర్చి తోటలు

ఒక్కసారిగా విరుచుకుపడటంతో పంటలను రక్షించుకునే పరిస్థితి లేకుండాపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటలు కళ్లెదుటే పాడైపోవడంతో కన్నీరుమున్నీరవుతున్నారు. మండలంలోని పెదమల్లం, ఆనగార్లలంక, కోడేరు పల్లిపాలెం, అయోధ్యలంక, పుచ్చల్లంక, మర్రిమూల, రాయిల్లంక పెద్దపేట, నక్కిడిలంక తదితర గ్రామాల్లో సుమారు నాలుగు వేల ఎకరాల్లో అరటి, కొబ్బరి, బొప్పాయి, మునగ, తమలపాకు, బెండ, బీరతోపాటు పలు రకాల ఆకుకూరలు కూడా నీట మునిగి దెబ్బతిన్నాయని రైతులు చెబుతున్నారు. ఎకరానికి రూ.లక్ష నుంచి సుమారు రూ.2 లక్షల వరకు పెట్టుబడులు పెట్టామని, పెట్టుబడి అంతా వరద పాలైందని లబోదిబోమంటున్నారు. వరద పూర్తిగా తగ్గాక లంక భూముల్లో చెత్తా చెదారం తొలగించడానికి ఎకరాకు సుమారు రూ.20 వేలు వరకూ ఖర్చవుతుందని రైతులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తమను ఆదుకోవాలని, లేనిపక్షంలో తాము అప్పుల ఊబిలో కూరుకుపోతామని లంక గ్రామాల రైతులు వాపోతున్నారు.

యలమంచిలి: గోదావరి వరద తగ్గడంతో లంక గ్రామాలు ముంపు నుంచి తేరుకుంటున్నాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు. అయితే కనకాయలంక గ్రామం గోదావరి మధ్యలో ఉండటం, దానికి ప్రధాన రహదారిగా ఉన్న కాజ్‌వేపై ఇంకా సుమారు ఆరడుగుల మేర నీటి ప్రవాహం ఉండటంతో అక్కడి ప్రజలకు పడవ ప్రయాణాలు తప్పడం లేదు. అధికారులు మంగళవారం బియ్యం, కందిపప్పు, బంగాళాదుంపలు వంటి నిత్యావసర సరుకులను అందించడంతో వరద బాధితులకు కొంత ఉపశమనం లభించింది.

రైతులను ఆదుకోవాలి: సిపిఎం

ఆచంట: భారీ వర్షాలు, గోదావరి వరదలకు పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కేతా గోపాలన్ డిమాండ్ చేశారు. మంగళవారం భీమలాపురం పంచాయతీ పరిధి కాపులపాలెంలో దెబ్బతిన్న పంట పొలాలను సిపిఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ లంక గ్రామాల్లో కూరగాయలు, అరటి, పచ్చిమిర్చి, బీర, వంగతోపాటు ఆకుకూర పంటలు పూర్తిగా నీట మునిగి దెబ్బతిన్నాయన్నారు. దెబ్బతిన్న పంట పొలాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి నష్టపోయిన రైతులకు తక్షణమే ఆర్థిక సాయం అందజేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం

పునరావాస కేంద్రంలో సిపిఎం నేతలు

భీమలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో వంటలను పరిశీలించి, వరద బాధితులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నేతలు వద్దిపర్తి అంజిబాబు, సిర్రా నరసింహమూర్తి, బొర్రా ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష విజయవంతం

రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచిన పశ్చిమ

12 సర్వీసుల ద్వారా 6,48,607 ధ్రువీకరణ పత్రాలు జారీ

6,07,072 కుటుంబాల సర్వే

గోదావరి వరద వరద ముంపులో 6 వేల కుటుంబాలు

వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక సహాయక చర్యలు

జిల్లా కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - భీమవరం

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి చెప్పారు. గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలోని సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో చేసిన కృషి ఫలితంగా జగనన్న సురక్ష నిర్వహణలో రాష్ట్రంలో మన జిల్లా రెండో స్థానంలో నిలిచిందన్నారు. స్థానిక కలెక్టరేట్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ ప్రశాంతి మాట్లాడారు. జూన్ 23న ముఖ్యమంత్రి జగన్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని, జిల్లాలో జులై ఒకటో తేదీ నుంచి 31 వరకు నిర్వహించామని తెలిపారు. ప్రతి ఇంటినీ సర్వే చేశారన్నారు. ప్రజా సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించడంతోపాటు సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చాలనే ముఖ్యోద్దేశంతో సర్వే చేశారన్నారు. జిల్లాలో ఆరు లక్షల 40,108 కుటుంబాలు ఉండగా ఆరు లక్షల ఏడు వేల 72 కుటుంబాలను సర్వే చేసినట్లు తెలిపారు. 535 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో 16 విడతలుగా జగనన్న సురక్ష గ్రామసభలు నిర్వహించామన్నారు. 12 సర్వీసులను ఉచితంగా ప్రజలకు అందించినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా సుమారు 12 రకాల ధ్రువీకరణ పత్రాలు ఆరు లక్షల 48,607 అందించామన్నారు. వీటితోపాటు గ్రామసభల్లో ప్రజల నుంచి వచ్చిన సమస్యల పరిష్కారానికి కూడా చర్యలు తీసుకున్నామన్నారు. ఇరిగేషన్, తాగునీటి పనుల నిమిత్తం ఎన్ఆర్ఇజిఎస్ కింద ప్రతి మండలానికి రూ.20 లక్షల నిధులు కేటాయించామన్నారు. జగనన్న సురక్ష విజయవంతానికి కృషి చేసిన సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, ప్రజాప్రతినిధులు, గృహసారథులు, సిబ్బందికి కలెక్టర్ అభినందనలు తెలిపారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు

గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది వచ్చిన వరదలు తక్కువేనని, అయితే ఎగువన భద్రాచలం వద్ద నీటిమట్టం పెరగడంతో గోదారి ప్రవాహ తాకిడి పెరిగి వరదలు వచ్చాయని కలెక్టర్ ప్రశాంతి చెప్పారు. ఆచంట, యలమంచిలి, నరసాపురం మండలాల్లో సుమారు ఆరు వేల కుటుంబాలు వరద ముంపునకు పాక్షికంగా గురయ్యాయని చెప్పారు. ఎవరికీ ప్రాణహాని జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామన్నారు. పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి బాధితులను తరలించి వారికి తాగునీరు, ఆహారం పూర్తిస్థాయిలో అందిస్తున్నామన్నారు. లంక గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు నిలిచి ఉందన్నారు. ఆయా గ్రామాలకు బోట్లపై రాకపోకలు సాగించడంతోపాటు ప్రజలకు అవసరమైన సేవలను అందజేస్తున్నామని చెప్పారు. గోదావరి వరద ఉధృతి తగ్గినప్పటికీ ముంపు తగ్గుముఖం నెమ్మదిగా సాగుతోందన్నారు. మరో రెండు, మూడు రోజులు పునరావాస కేంద్రాలను కొనసాగిస్తామన్నారు. నాలుగు రోజుల నుంచి తాగునీరు సరఫరా చేస్తున్నామన్నారు. పునరావాస కేంద్రాల్లోని బాధితులకు ప్రతి కుటుంబానికీ రూ.2 వేలు చొప్పున, కుటుంబంలో ఒక్కరే ఉంటే రూ.వెయ్యి చొప్పున వారి ఖాతాల్లో జమ చేస్తామని చెప్పారు. పశుపోషణకు ఇబ్బంది లేకుండా 65 మెట్రిక్ టన్నుల పశుదాణా సిద్ధం చేశామన్నారు. ఇరిగేషన్ పనుల నిమిత్తం రూ.93 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. గోదావరి ఏటిగట్టు పటిష్టతకు ప్రతిపాదనలను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపామన్నారు.

ప్రతి వారం రాజకీయ పార్టీలతో ప్రత్యేక సమావేశం

ఓటర్ల జాబితా తయారీ, ఓట్లు మార్పులు, చేర్పులపై చోటు చేసుకుంటున్న అపోహలపై ప్రతివారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ ప్రశాంతి చెప్పారు. ఈ సమావేశం ద్వారా వచ్చిన అంశాలను పరిష్కరించడంతోపాటు అపోహలు నివృత్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఓట్ల నమోదులో అపోహలకు తావు లేకుండా నమోదు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. ప్రస్తుతం మరణించిన వారి వివరాలను సేకరించి ఓట్లు తొలగింపు కార్యక్రమం చేపట్టామన్నారు. అపార్టుమెంట్లలో ఎక్కువ కుటుంబాలు నివాసం ఉండటం వల్ల ఒకే డోర్ నెంబర్‌తో ఓట్లు నమోదయ్యాయన్నారు. దీనిపై అవాస్తవాలను నమ్మొద్దని కోరారు.

భీమవరంలో మాట్లాడుతున్న గోపాలన్

తణుకులో బైఠాయించిన కార్మికులు, నేతలు

తణుకులో ప్రతాప్‌ను లాక్కెళ్తున్న పోలీసులు

మున్సిపల్ కార్యాలయాల ముట్టడి

హామీల అమలు కోరుతూ మున్సిపల్ కార్మికుల ఆందోళన - తణుకులో నేతలు, కార్మికుల అరెస్టు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

నాటి ప్రతిపక్ష నాయకుడు.. నేటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయాన్ని మంగళవారం ముట్టడించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి.గోపాలన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాడు పాదయాత్రలో తాము అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తానని ఇచ్చిన హామీ నేటికీ అమలుకు నోచుకోకపోవడం దారుణమన్నారు. పట్టణాలను పరిశుభ్రంగా ఉంచడంలో కార్మికుల శ్రమ ఎనిలేదని, అయితే వారి సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని విమర్శించారు. కార్మికులకు కనీస పనిముట్లు లేవని, పని భారం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దు చేస్తానన్న హామీ సైతం అమలు కాలేదన్నారు. పర్మినెంట్ కార్మికుల సరెండర్ లీవులు విడుదల చేయలేదని విమర్శించారు. క్లాప్ డ్రైవర్లతో ఈ ప్రభుత్వం వెట్టిచాకిరీ చేయిస్తోందని విమర్శించారు. సిఐటియు పట్టణ కార్యదర్శి బి.వాసుదేవరావు, శ్రామిక మహిళా జిల్లా కార్యదర్శి బి.కళ్యాణి మాట్లాడారు మున్సిపాల్టీలో వివిధ సెక్షన్లలతో పని చేస్తున్న కార్మికులకు ఆప్కాస్ ద్వారా తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఆప్కాస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులందరికీ 010 ద్వారా జీతాలు చెల్లించాలని కోరారు. మున్సిపల్ స్కూళ్ల స్వీపర్లకు నాలుగు నెలలుగా జీతాలు రాక, పెరుగుతున్న ధరలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రూ.4 వేలతో కుటుంబం ఎలా బతుకుతుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులతో చర్చించి కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నెల 7న కలెక్టరేట్ వద్ద చేపట్టే ధర్నాలో కార్మికులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు బంగారు వరలక్ష్మి, నీలాపు రాజు, నిమ్మకాయల ధనలక్ష్మి, నేలాపు అప్పన్న, ఎస్‌కె.నాగూర్, ఎం.శివ, బంగారు దుర్గాప్రసాద్, బి.విజయలక్ష్మి, డి.జ్యోతి, డి.సరోజిని, ఎం.మునియ్య పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు మంగళవారం మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు కర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తానన్న హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు రావాల్సిన హెల్త్ అలవెన్స్ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేశారు. క్లాప్ ఆటో డ్రైవర్లకు రూ.18,500 వేతనం ఇవ్వాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో ఈ నెల 7న జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ధనాల దానయ్య, కొడమంచిలి బాబు, ఎస్.సతీష్, గొడవ మిస్సమ్మ, కె.దయామణి, ధనాల రాజు, కొల్లి మణికుమార్, ఎన్.ధనరాజు, వి.సుబ్బారావు, సిర్రా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెంలో

నరసాపురంలో

తణుకురూరల్: మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ మున్సిపల్ కార్మికులు మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం కార్మికులను, నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కార్మికులు అక్రమ అరెస్టులపై నిరసన తెలపడంతో విడిచిపెట్టారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కార్మికులు గత నాలుగున్నర సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాడతామని ప్రకటించారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు కామన మునిస్వామి, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ అడ్డగర్ల అజయకుమారి, నేతలు గుబ్బల గోపీ, పొలమూరి జ్యోతిబాబు, మార్లపూడి బర్న, నీలాపు ఆదినారాయణ, మజ్జి కృష్ణబాబు, అజ్జి మల్లేశ్వరి, కొత్తపల్లి అయ్యప్ప పాల్గొన్నారు.

నరసాపురం టౌన్: మున్సిపల్ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని కోరుతూ ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మున్సిపల్ ఉద్యోగులు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ నేత నల్లి థామస్, సిఐటియు పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ తక్షణం అమలు చేయాలని కోరారు. ఉద్యోగులకు నాలుగు శాతం జీతాల కోతతో రివర్స్ పిఆర్‌సి ఇచ్చి సిపిఎస్‌ను రద్దు చేయకుండా ఇబ్బంది పెట్టిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్‌కు అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి పొన్నాడ రాము, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కవురు పెద్దిరాజు, సిఐటియు నాయకులు నోముల కొండ, వాసు రామలింగడు, పి.నాగబాబు, నారాయణ, సూర్య, దుర్గారావు, అబ్బులు, ధనరాజు, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘోరాలపై కొనసాగిన నిరసనలు

ప్రజాశక్తి - గణపవరం

క్రైస్తవ ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం గణపవరంలో మణిపూర్ మారణహోమంపై నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బాప్టిస్టు సంఘాల ఫీల్డ్ కౌన్సిల్ అధ్యక్షులు జి.డేవిడ్ లివింగ్‌స్టన్ మాట్లాడుతూ బిజెపి పాలనలో ఉన్న మణిపూర్‌లో ప్రజలకు భద్రత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్, భజరంగ్‌దళ్ వంటి సంస్థలు మత కల్లోలాలు సృష్టిస్తున్నాయన్నారు. గిరిజన మహిళ రాష్ట్రపతిగా ఉన్న దేశంలో ఇద్దరు గిరిజన మహిళలను నగ్నంగా నడిరోడ్డుపై ఊరేగించి అత్యాచారానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనలపై ప్రధాని మోడీ నోరు విప్పాలని డిమాండ్ చేశారు. ర్యాలీ తహశీల్దార్ కార్యాలయం వరకూ సాగింది. అనంతరం తహశీల్దార్ పమ్మి లక్ష్మికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గణపవరం సర్పంచి మూరా అంకారం, జిల్లా తెలుగు మహిళ కార్యదర్శి ఉన్నమట్ల సునీత, క్రైస్తవ సంఘ నాయకులు ఎస్.పలీషారావు, డి.ప్రేమకుమార్, బి.అజయ్, సంసోన్, సాల్మన్ పాల్గొన్నారు.

భీమవరంలో

మొగల్తూరు: మణిపూర్‌లో శాంతిభద్రతల పరిరక్షణలో బిజెపి పాలకులు పూర్తిగా విఫలమయ్యారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తెలగంశెట్టి సత్యనారాయణ విమర్శించారు. మంగళవారం సాయంత్రం అంగన్వాడీలు మణిపూర్ మారణహోమాన్ని నిరసిస్తూ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం గాంధీబొమ్మల సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో నేతలు మేడిది స్వర్ణలత, పి.ప్రసన్న, జి.పెద్దింట్లు, ఎ.సీతారత్నం, కె.నాగదుర్గ, కె.ధనలక్ష్మి, బి.ఝాన్సీ, పి.రేవతి పాల్గొన్నారు.

మొగల్తూరులో..

భీమవరం రూరల్: మణిపూర్‌లో మారణహోమాన్ని నిరసిస్తూ పట్టణంలో ఐక్య క్రైస్తవ సంఘాల ఆధ్వర్యాన శాంతి ర్యాలీ నిర్వహించారు. లూథరన్ హైస్కూల్ గ్రౌండ్‌లో ప్రారంభమైన ర్యాలీ ప్రకాశం చౌక్ మీదుగా తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుంది. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎపి క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్ మేడిది జాన్సన్, ఎఇఎల్‌ఎస్‌సి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ డేగల వర్గీస్ డేనియల్, పట్టా దేవరాజు, బైబిల్ మిషన్ గవర్నింగ్‌బాడీ మెంబర్ జాకబ్ ప్రవీణ్ ఓనిసమ్, అనోకిన్ మేడిది మాట్లాడారు. మణిపూర్‌లో పైశాచిక చర్యలను కేంద్ర ప్రభుత్వంగాని, రాష్ట్ర ప్రభుత్వంగాని నివారించలేదన్నారు. అకృత్యాలకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని నినదించారు.

16 శాతం హెచ్‌ఆర్‌ఎ వర్తింపజేయాలి

యుటిఎఫ్ ఆధ్వర్యాన ఆర్‌డిఒకు వినతి

ప్రజాశక్తి - భీమవరం

భీమవరం నుండి ఎనిమిది కిలోమీటర్లు వరకు ఉన్న గ్రామాల్లోని సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న ఉద్యోగులందరికీ 16 శాతం హెచ్‌ఆర్‌ఎ వర్తించేలా ఉత్తర్వులు ఇవ్వాలని యుటిఎఫ్ నేతలు భీమవరం ఆర్‌డిఒ దాసి రాజుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నేతలు ఆయనకు సమస్యలు వివరించారు.

గతంలో 12 శాతం హెచ్‌ఆర్‌ఎ పొందుతున్న జిల్లా కేంద్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులందరికీ 16 శాతం హెచ్‌ఆర్‌ఎ ఇవ్వాల్సి ఉందన్నారు. అయితే కొన్ని గ్రామాలు ఎనిమిది కిలోమీటర్లలోపే ఉన్నాయని, ఈ నేపథ్యంలో అందరికీ 16 శాతం హెచ్‌ఆర్ వర్తింపజేస్తూ చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి, జిల్లా అధ్యక్షులు పిఎస్.విజయరామరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎకెవి.రామభద్రం, కోశాధికారి సిహెచ్.పట్టాభిరామయ్య, జిల్లా కార్యదర్శులు సాయిరాం, డి.ఏసుబాబు, జి.రామకృష్ణంరాజు, పాలకోడేరు, భీమవరం, కాళ్ల, ఉండి మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

వినతి అందిస్తున్న యుటిఎఫ్ నేతలు

నష్టపోయిన రైతు, కౌలురైతులను ఆదుకోవాలి

ఎపి కౌలురైతుల సంఘం జిల్లా కార్యదర్శి ఎం.రామాంజనేయులు

ప్రజాశక్తి - నరసాపురం రూరల్

ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రతియేటా పంట కోల్పోయి కౌలురైతులు, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు విమర్శించారు. మండలంలో వరద ముంపునకు గురైన గ్రామాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. నీట మునిగిన పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ చినమామిడిపల్లి, సగంచెరువు, మైజారుగుంట, సరిపల్లి, చిట్టవరం, కొత్త నవరసపురం గ్రామాల్లో మూడు వేల ఎకరాల్లో నారుమళ్లు, వరినాట్లు దెబ్బతిన్నాయన్నారు. మాధవాయిపాలెం, కాజ ఏటిగట్టు లాకులు శిథిలావస్థకు చేరుకుని ఏళ్లు గడుస్తున్నా పట్టించుకోకుండా వదిలేయటంతో మండలంలోని లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురై వేలాది ఎకరాల్లో పంట దెబ్బతింటోందన్నారు. మళ్లీ నాట్లు వేసే పరిస్థితి లేకపోవడంతో కౌలు, పేదరైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం మాధవాయిపాలెం, కాజ లాకులను పున:నిర్మించాలని, ఎకరాకు రూ.20 వేలు నష్టపరిహారం అందించాలని, పంటల బీమా పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు శీలం సత్యనారాయణ, పంపన రాంబాబు, గుబ్బల వీర్రాజు, చెల్లబోయిన ఉమామహేశ్వరావు, సానబోయిన సత్యనారాయణ, కడలి శివాజీ, యాంద్ర నాగభూషణం, కడలి శ్రీరాఘవులు పాల్గొన్నారు.



కుళ్లిన నారును చూపుతున్న రైతులు

రంగరాజుకు సత్కారం

ప్రజాశక్తి - ఉండి

సాహిత్య రంగంలో విశేష సేవ చేస్తున్న సాహితీవేత్త, కవి, కార్టూనిస్ట్, రచయిత, నటుడు గాదిరాజు రంగరాజును సోమవారం రాత్రి సరసాపురంలో సత్కరించారు. ఆ వివరాలను మంగళవారం ఉండిలో ఆయన విలేకర్లకు తెలిపారు. అల్లూరి సత్యనారాయణ రాజు సాంస్కృతిక కేంద్రంలో బాలబంధు గద్వాల సోమన్న రాసిన అమ్మఒడి ప్రేమబడి పుస్తకావిష్కరణ సభలో రంగరాజు వక్తగా ప్రసంగించారు. ఈ సందర్భంగా రంగరాజుకు సోమన్న ఎమ్మిగన్నూరు ఖద్దరు వస్త్రంతో చిరు సత్కారం చేశారు. ప్రముఖ వ్యాఖ్యాత శిరోమణి రెడ్డప్ప ధవేజీ మాట్లాడుతూ సాహిత్యంలో రాణిస్తున్న కవుల్లో గాదిరాజు రంగరాజు ఒకరు కావడం, అతను పశ్చిమగోదావరి వాసి అవ్వడం మన అందరికి ఎంతో గర్వంగా ఉందన్నారు.

ఫిర్యాదుపై డిపిఒ విచారణ

ప్రజాశక్తి - పెనుమంట్ర

సత్యవరంలో దాసరి చెరువు వద్ద లబ్ధిదారులకు ఇచ్చిన స్థలం గ్రామ కంఠంలోనిదని, దీనికి అభ్యంతరాలు ఉంటే కోర్టులో తెలుసుకోవాల్సిందని డిపిఒ జి.మల్లికార్జునరావు అన్నారు. గ్రామ సర్పంచి చుక్కా అప్పారావు ఇచ్చిన ఫిర్యాదుపై ఆ స్థలాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు.

మహిళకు కుట్టుమిషన్ అందిస్తున్న యడ్ల తాతాజీ

మహిళకు కుట్టు మిషన్

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు సమీపంలోని వరిధనంలో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఒంటరి మహిళకు డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ యడ్ల తాతాజీ కుట్టుమిషన్ అందించారు. తనకు కుట్టుమిషన్ ఇప్పి ఆదుకోవాలని మహిళ తాతాజీని కోరింది. యడ్ల తాతాజీ మంగళవారం ఆమె స్వగృహానికి వెళ్లి కుట్టుమిషన్ అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి గ్రామ ప్రెసిడెంట్ వర్దనపు మోహన్, వైస్ ప్రెసిడెంట్ పెచ్చెట్టి ఏడుకొండలు, కవురు అంజనేయులు, కవురు వెంకటహనుమంతు, గూడూరు వెంకటేశ్వరరావు, కవురు శ్రీనివాస్, మాజీ సర్పంచి గంటా నరేష్, కొంతేరు గ్రామ శెట్టి బలిజ సంఘం అధ్యక్షులు కృష్ణాజీ, చెన్ను విజయ్, కృష్ణా బిల్డింగ్ సొసైటీ సెక్రటరీ అప్పాజీ పాల్గొన్నారు.

ఆదర్శప్రాయులు ఆదిలక్ష్మి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ఆధ్యాత్మిక, సామాజిక సేవలకు ఆదర్శం కీర్తిశేషులు నాయుడు ఆదిలక్ష్మి అని, కష్టకాలంలో కులమతాలకు అతీతంగా సహాయ సహకారాలను అందిస్తూ ఎన్నో కుటుంబాల్లో వెలుగు నింపిన మహోన్నత వ్యక్తి అని ఎంసిపి మాజీ ఛైర్మన్ ఎ.ఎస్.రాజు అన్నారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్తలు నాయుడు ఆదిలక్ష్మి వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని గునుపూడిసావిత్రి సెంటర్‌లోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద వారి కుమారులు నాగేంద్ర, అయ్యప్ప ఆధ్వర్యంలో మంగళవారం 500 మంది పేదవారికి అన్నదానం నిర్వహించారు.

గిట్టుబాటు ధర కోసం అలుపెరగని పోరాటం

ప్రజాశక్తి - పాలకొల్లు

రొయ్య రైతుల గిట్టుబాటు ధర కోసం జై భారత్ క్షీరారామ ఆక్వా రైతు సంఘం చేస్తున్న పోరాటంలో మంచి ఫలితాలు వస్తున్నాయని సంఘ అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు చెప్పారు. పాలకొల్లు కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో వలె వది కౌంట్ కాకుండా ప్రతి ఐదు కౌంట్‌కు ధర పెంచాలని కాకినాడలో ప్రాసెసింగ్ యూనిట్ దార్ల సమావేశం నిర్ణయించడం శుభ పరిణామమన్నారు. ఈ నెల 5న హేచరీలు, 11న ఫీడ్ యాజమాన్యంతో విజయవాడలో ఎపి ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ (అప్సడా) సమావేశాలు ఏర్పాటు చేయడం మంచి పరిణామమన్నారు. రైతుల సంఘంలో చేరి సంఘం బలోపేతం చేయాలని ప్రధాన కార్యదర్శి బోనం చినబాబు చెప్పారు.

మద్యానికి దూరంగా ఉండాలి

తాడేపల్లిగూడెం :మద్యం ఆరోగ్యానికి హానికరమని దేవి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ గంగాధర్ అన్నారు. పట్టణంలోని దేవి ఎడ్యుకేషనల్ సొసైటీలో మంగళవారం ఆటో డ్రైవర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో గంగాధర్ మాట్లాడారు. మద్యం, డ్రగ్స్ మానవాళికి పెనుముప్పని, విద్యాకేంద్రంలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు ఎం.వీరస్వామి, కార్యదర్శి టి.సుబ్బారావు, కోశాధికారి ఎస్.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నేరాలు - ఘోరాలు

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

పాలకొల్లు రూరల్ :మండలంలోని పెద్దమామిడిపల్లికి చెందిన యాతం గంగాధరరావు (గంటయ్య) (55) మంగళవారం ఉదయం సైకిల్‌పై పొలానికి వెళ్తుండగా తెగిపడిన విద్యుత్ వైర్లు సైకిల్‌కి తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుని కుమారుడు శివకార్తీక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్ఐ శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దమ్ము ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి

పాలకోడేరు :రోజు మాదిరిగానే వ్యవసాయ పనులకు వెళ్లిన వ్యక్తి వరి చేలో విగత జీవిగా మిగిలాడు. ఒక వరి చేనును ట్రాక్టర్‌తో దమ్ము చేసి రెండో వరి చేను దమ్ము చేసేందుకు గట్టు ఎక్కుతున్న సందర్భంలో ట్రాక్టర్ తిరగబడడంతో మృత్యువు కబళించింది. అర్ధగంటలో డీసిసిపట్టిపై రైతులు, కూలీలు సహాయపడినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. అతని మృతితో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీ రయ్యారు. ఈ హృదయ విదారక ఘటన మండల కేంద్రమైన పాలకోడేరులో చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి పాలకోడేరు పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పాలకోడేరు గ్రామానికి చెందిన గుండు బోయిన సత్యనారాయణ (39) వ్యవసాయ పనులు చేస్తుంటాడు. మంగళవారం వ్యవసాయ పనులు చేసేందుకు వెళ్లాడు. గ్రామంలోని వరి ఒక చేనును దమ్ము చేసి అనంతరం వేరే వరి చేనును దమ్ము చేసేందుకు గట్టుపైకి ట్రాక్టర్‌ను ఎక్కిస్తుండగా ఒక్కసారిగా బోల్తా పడింది. దీంతో సత్యనారాయణ మూడు అడుగుల లోతులో కూరుకుపోయాడు. ఈ నేపథ్యంలో స్థానికంగా ఉన్న రైతులు, కూలీలు సంఘటన స్థలానికి వచ్చి సహాయక చర్యలు చేపట్టారు. సత్యనారాయణను ట్రాక్టర్ కింద ఉండడం ట్రాక్టర్ సైతం బురదలో కూరుకుపోవడంతో ఎంత ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. దీంతో జెసిబి సాయంతో ట్రాక్టర్‌ను బయటికి తీసి మృతదేహాన్ని వెలికితీశారు. సత్యనారాయణ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతునికి భార్య దుర్గ, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఇటీవలే ఒక కుమార్తెకు వివాహం చేశారు. సంఘటన స్థలానికి పాలకోడేరు ఎస్ఐ శ్రీనివాస్ చేరుకుని వివరాలు సేకరించారు. మృతుని భార్య దుర్గ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమవరం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

ఆకివీడులో చోరీ

ఆకివీడు :స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. స్టేషన్ దగ్గర వేలంపేటలో నివసిస్తున్న జామిశెట్టి దుర్గ మరి కొంతమందితో కలిసి ఇంటికి తాళం వేసి నరసాపురం రోడ్డులోని పేరుపాలెం క్షేత్ర తీర్థయాత్రలకు వెళ్లింది. అదే ఇంట్లో మరో వాటాలో అద్దెకు ఉంటున్న వ్యక్తులకు అనుమానం వచ్చి మంగళవారం తెల్లవారుజామున చూడడంతో ఇంటి తలుపులు పగులకొట్టి బీరువాలో సరుకులు చోరీ చేసినట్లు అర్థమైంది. ఆమెకు ఫోన్‌లో సమాచారం తెలపడంతో వచ్చి చూసిన దుర్గ పోలీసులకు ఫిర్యాదు చేసింది. రూ.70 వేల నగదు, నాలుగు కాసుల బంగారం పోయినట్లుగా ఆమె ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

కుమార్తె కనిపించడంలేదని తల్లి ఫిర్యాదు

కాళ్ల :తమ కుమార్తె కనిపించడం లేదని తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కాళ్ల ఎస్ఐ ఎస్.ఎమ్.సూర్యకుమారి తెలిపిన వివరాల ప్రకారం.. మొగల్తూరుకు చెందిన దయామణి తన ఇద్దరు పిల్లలతో కలిసి కాళ్ల మండలంలోని పెదపాలెం గ్రామంలో జీవనోపాధి నిమిత్తం ఆమె చెల్లెలు వద్ద ఉంటూ నివాసం ఉంటుంది. ఈ క్రమంలో దయామణి కుమార్తె గత నెల 30వ తేదీ రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని బాలిక తల్లి దయామణి పోలీసులకు ఫిర్యాదు చేసింది. మొగల్తూరుకు చెందిన యువకుడు పవన్‌కుమార్‌పై అనుమానం ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొంది.

ప్రజాశక్తి
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

తాడేపల్లిగూడెంలో శాంతిర్యాలీ

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

మణిపూర్‌లో జరుగుతున్న మారణకాండకు నిరసనగా మంగళవారం పట్టణంలో దిశ ప్రొటెక్షన్ ఫౌండేషన్ రాష్ట్ర కోశాధికారి కొల్ల విజయలక్ష్మి ఆధ్వర్యంలో మహిళలు కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. వైసిపి నేత కొట్టు విశాల్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం మణిపూర్ మహిళలను కాపాడాలని, నిందితులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్, ద్వాక్రా మహిళలు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మణిపూర్‌లో జరుగుతున్న సంఘటనలు చాలా దారుణమన్నారు. దాడులకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

శివన్నారాయణ మృతి తీరని లోటు

ప్రజాశక్తి - పోడూరు

సిపిఎం సీనియర్ నాయకులు రెడ్డి శివన్నారాయణ(70) మంగళవారం అనారోగ్యంతో జిన్నూరులోని తన ఇంటి వద్ద మృతి చెందారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. శివన్నారాయణ మృతదేహంపై మాజీ ఎంఎల్ఎ దిగుపాటి రాజగోపాల్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కేతా గోపాలన్, మండల కార్యదర్శి పిల్లి ప్రసాద్, సీనియర్ నాయకులు తాలాబత్తుల గాంధీ, కొప్పర్తి నరసింహమూర్తి జెండా కప్పి నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎంఎల్ఎ రాజగోపాల్ మాట్లాడుతూ శివన్నారాయణ జీవితాంతం పార్టీ ఆశయాలకు కట్టుబడి పనిచేశారన్నారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటన్నారు. అనంతరం గోపాలన్ మాట్లాడుతూ ఆయన సేవ సాధనకు కృషి చేస్తామని తెలిపారు. దాడి గౌరమ్మ కలిసెట్టి బాబు, గంగాధరం నివాళులర్పించారు.

వారి సేవలు మరువలేనివి

ప్రజాశక్తి - ఆచంట

జీవితాంతం ఎర్రజెండాకు అండగా నిలిచిన నార్గన నరసింహమూర్తి, వండి నరసింహమూర్తి ధన్యజీవులని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్ అన్నారు. పెనుమంచిలి సెంటర్‌లో వారి స్థూపం వద్ద 12వ వర్ధంతి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరువురి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో గోపాలన్ మాట్లాడుతూ ఇరువురు సుదీర్ఘకాలం పాటు భారత కమ్యూనిస్టు పార్టీ, మార్క్సిస్ట్, ఉద్యమానికి అంకితమై నిస్వార్థ ప్రజా సేవకులుగా పనిచేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సిర్రా నరసింహమూర్తి, వడ్డాది అంజిబాబు, ఎస్ఎఎఫ్.శర్మ, కుసుమే జయరాజు, నాయకులు తోటపల్లి సత్యనారాయణ, బొర్రా ధర్మారావు మానుకొండ వీర్రాజు, నరసింహమూర్తి పాల్గొన్నారు.

లంక గ్రామాల రైతులను ఆదుకుంటాం

ప్రజాశక్తి - ఆచంట

వశిష్ఠ గోదావరి ఉధృతం కారణంగా జలదిగ్బంధంలో చిక్కుకున్న లంక గ్రామాల ప్రజలను రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఎంఎల్‌ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. పెదమల్లంలంకలో పశువులకు సంపూర్ణ సమీకృత దాణాను రైతులకు మంగళవారం అందించారు.

వరద ఉధృతికి గురైన లంక గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వెద్యుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వేణుబాబు అన్నారు. పెదమల్లంలంక, కోడేరు పల్లిపాలెం, అయోధ్యలంక గ్రామాల్లో, వైద్య శిబిరాలు కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - మొగల్తూరు

గ్రామాలను అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పని చేస్తున్నామని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మండలంలోని పడమటిపాలెం గ్రామంలో రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, రూ.20.08 లక్షలతో నిర్మించిన వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ సెంటర్ భవనం, రూ.80 లక్షలతో నిర్మించిన సిసి రహదారిని ఆయన మంగళవారం ప్రారంభించారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.

మరో రెండు రోజులు పునరావాస కేంద్రాలు : కలెక్టర్

భీమవరం :వరద తాకిడికి గురైన లంక గ్రామాల్లో అవసరమైతే మరో రెండు రోజుల పాటు పునరావాస కేంద్రాల కొనసాగింపు ఉంటుందని కలెక్టర్ ప్రశాంతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నరసాపురం, యలమంచిలి, ఆచంట మండలాల్లో 30 లోతట్టు గ్రామాలు ముంపునకు గురయ్యాయన్నారు. ఆయా గ్రామాల్లో 6,011 కుటుంబాలు ఉండగా, 18,306 మంది నివసిస్తున్నట్లు తెలిపారు. యలమంచిలిలో ఒకటి, ఆచంటలో 12 మొత్తం 13 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 124 మంది గర్భిణులను, 127 మంది బాలింతలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంతోపాటు, 25 మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 6,011 కుటుంబాలకు అవసరమైన నిత్యావసర వస్తువులను పంపిణీ చేయాల్సి ఉండగా, నేటి వరకు 1,246 కుటుంబాలకు అందించినట్లు చెప్పారు. పశుదాణా 65 మెట్రిక్‌టన్నులు సేకరించి సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.

పకడ్బందీగా సర్వీస్ డిపార్ట్‌మెంటల్ పరీక్షలు

భీమవరం :ఎపి పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే సర్వీస్ డిపార్ట్‌మెంటల్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.కృష్ణవేణి అధికారులను సూచించారు. స్థానిక కలెక్టరేట్‌లో ఎపిపిఎస్‌సి, పోలీస్, విద్యుత్, వైద్యశాఖ, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, లైజన్ అధికారులతో పరీక్షల నిర్వహణపై ఆమె మంగళవారం సమావేశం నిర్వహించారు. పెదతాడేపల్లిలో శ్రీ వాసవి ఇంజినీరింగ్ కళాశాల, తాడేపల్లిగూడెంలో శశి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఇంజినీరింగ్ కళాశాలలో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం మూడు గంటల నుంచి ఐదు గంటల వరకు జరుగుతాయన్నారు. అభ్యర్థుల హాల్‌టికెట్‌తో పాటు, ఐడి కార్డు తప్పనిసరిగా తీసుకెళ్లాలని సూచించారు.

ఐరన్ మాత్రలతో రక్తహీనత దూరం

గణపవరం : పది నుంచి 19 ఏళ్లలోపు రక్తహీనత కలగకుండా ఐరన్ మాత్రలతో పాటు పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలని గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పి.సంతోషమయుడు, డాక్టర్ కిరణ్మయి చెప్పారు. స్థానిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఆశా డే లో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో యుక్త వయస్సువారి కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆశాలకు వివరించారు.

అభివృద్ధి పనులు వేగవంతం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో మున్సిపల్, ఆర్అండ్‌బి శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

సామాన్య ప్రయాణికులకు ఆటో మూల సాధనం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

సామాన్య ప్రయాణికులకు ఆటో మూల సాధనమని భీమవరం ట్రాఫిక్ సిఐ జి.దాస్ అన్నారు. ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా శ్రీవిజ్ఞానవేదిక, భీమవరం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద ఐదుగురు ఆటో డ్రైవర్లకు మంగళవారం సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు నరహరిశెట్టి కృష్ణ పాల్గొన్నారు.

ప్రజలతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తున్న పివిఎల్

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : పివిఎల్

ప్రజాశక్తి - కాళ్ల

జగనన్న నాలుగేళ్ల పాలనలో ప్రతి గడపలో అర్హతల ప్రకారం సంక్షేమ ఫలాలు లభించాయని డిసిసిబి ఛైర్మన్, వైసిపి ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివిఎల్.నరసింహరాజు అన్నారు. మండలంలోని ఏలూరుపాడు సచివాలయ పరిధి-2లో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాళ్ల జెడ్‌పిటిసి సభ్యులు పర్వతనేని సోమేశ్వరరావు, ఎంపిపి పెన్మత్స శిరీష విశ్వనాథరాజు, సర్పంచి భూపతిరాజు జగ్గరాజు, ఎంపిటిసి సభ్యులు చిన్నాపరపు రాంబాబు, వైసిపి నాయకులు మంతెన రామకృష్ణంరాజు, వ్యవసాయ సలహా మండల కమిటీ ఛైర్మన్ రుద్రరాజు కృష్ణంరాజు పాల్గొన్నారు.

రసాయన ఎరువులు తగ్గించండి

వీరవాసరం :రసాయనిక ఎరువులు తగ్గించుకుని సహజసిద్ధంగా భూసారాన్ని పెంచే జీవన ఎరువులకు ప్రాధాన్యత ఇవ్వాలని శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. రైతు పొలాల్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా మంగళవారం మార్టేరు, ఉండి నుంచి వచ్చిన శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం.చారుమతి, డాక్టర్ వినయలక్ష్మి రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం సార్వా సాగుకు ఎంటియు 1061, 1064, 12711318 రకాలు అనువైనవని తెలిపారు. జీవన ఎరువులు ఉండి కృషి విజ్ఞాన కేంద్రంలో రైతులకు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి బిన్నీబాబు, శాస్త్రవేత్తలు డాక్టర్ ఎ.శ్రీనివాసరావు, వివిఎస్ ఆర్.కళ్యాణి, సాయిసత్యశ్రీ పాల్గొన్నారు.

4,857 ఎకరాల్లో నాట్లు పూర్తి

ప్రజాశక్తి - అత్తిలి

ప్రస్తుతం అత్తిలి మండలంలో 14 వేల ఎకరాలకు 50 శాతం ఎంటియు-1318 రకం నారుమడులు వేసినట్లు ఎఒ టి.కె.రాజేష్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఇప్పటివరకు 4,857 ఎకరాల్లో నాట్లు వేసినట్లు తెలిపారు. ఉష్ణోగ్రతలు పెరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఎంటియు 1318 రకానికి ఎక్కువ ఎరువులు వినియోగించొద్దని చెప్పారు. నత్రజని ఎరువులను సిఫార్సు మేరకే వాడాలని చెప్పారు. రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు.

తాగునీటి సమస్య పరిష్కరించండి

ప్రజాశక్తి - గణపవరం

మండలంలో ముప్పర్తిపాడులో తాగునీటి సమస్య పరిష్కరించాలని జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి పత్సమట్ల ధర్మరాజు అన్నారు. మంచినీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్తులకు మంగళవారం వాటర్‌ట్యాంకు ద్వారా మంచినీరు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు దాహార్తితో అలమటిస్తుంటే అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి జనసేన కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నరేంద్ర, జనసైనికులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి.నెం. 9/2023
ఇన్ ఓ.యస్.నెం. 22/2017

డిక్రీహోల్డర్:
బొద్దు పద్మరాజు ...డి. హెచ్.ఆర్
మరియు
సాధనాల రవిప్రసాద్ ...జె.డి.ఆర్

పై నెంబరులో డి.హెచ్.ఆర్.కి ఈ జె.డి.ఆర్. ఇవ్వవలసిన డిక్రీ బాకీ గాను ఈ జె.డి.ఆర్. యొక్క ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని పై కోర్టు వారి ఎదుట ది. 28-08-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥ల లగాయితూ వేలం వేయుదురు. కావలసిన వారు హాజరై పాట పాడుకొనవచ్చును.

SCHEDULE

West Godavari District, Tadepalligudem Sub-Registry, Tadepalligudem Municipality, 32nd Ward, in 1st Block, Near D.No. 1-19-12/1,2, Kadakatla Area, R.S.No. 39 an extent of 230 Sq. Yards in the Eastern side vacant site in total extent of Ac.0-21 cents within the following boundaries:
East: Municipal Road.
South: Sadanala Gold Raju.
West: Puba Nandhiyya and Others.
North: Rapaka China Sitayya and Others.
Plaintiff Value : Rs.4,00,000/-
Ameena Value : Rs.6,90,000/-

G.V.DWARAKANATH
Tadepalligudem, Advocate,
01-08-2023. Tadepalligudem.

ఒరిజినల్ దస్తావేజు పోయినది

నా భర్త గారు అయిన మొగదాటి (లేటు) వెంకటేశ్వరరావు గారి పేరున ఏలూరు జిల్లా, పైడిపర్రు మండలం, టి.గన్నవరం గ్రామంలోని ఆర్.యస్.నెం.156/2లో య.1-00 సెంట్లు భూమికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజు (నెం. 1372/1991) పోయినది. ఆచూకీ తెలిసిన వారు ఈ క్రింది అడ్రసుకు తెలియపర్చగలరు.

మొగదాటి శాంతమ్మ
భర్త: వెంకటేశ్వరరావు (లేటు)
ఈదర గ్రామం, ఆగిరిపల్లి మండలం,
ఏలూరు జిల్లా, సెల్: 94946 45508

దస్తావేజు పోయినది

లింగాల నాగేశ్వరరావు, తండ్రి: లింగాల వెంకటేశ్వరరావు అను నాకు ఏలూరు జిల్లా, పెదపాడు మండలం, వట్లూరు గ్రామంలో ఆర్.ఎస్.నెం. 188లో దాఖలా చు॥ 597-5-0 లు స్థలమునకు సంబంధించిన దస్తావేజు నెం. 6870/2016గా రిజిష్టర్ పొందియున్నవి. 10 జూలై 2023 వ తేదీన ఏలూరులో నా ఇంటి నుండి బయటకు వెళ్ళి మార్కెట్‌కు వెళ్ళి వచ్చుచుండగా మార్గమధ్యలో పడిపోయినది. దొరికిన వారు నా అడ్రసుకు అందజేయగలరు.

లింగాల నాగేశ్వరరావు
డో.నెం. 28-1-79, శాంతి నగర్,
5వ రోడ్డు, ఏలూరు. సెల్: 93816 09687

దస్తావేజులు పోయినవి

పశ్చిమగోదావరి జిల్లా, వీరవాసరం మండలం, భోగేపల్లి గ్రామం, డో.నెం. 1-6 కాపురస్థులు యర్రంశెట్టి రామ రంగారావు, S/o. అరవాలు అను నేను 10-07-2023వ తేదీన భోగేపల్లి గ్రామం నుండి వీరవాసరం వెళుతూ సైకిల్‌పై జిరాక్స్ తీయించుకొనుటకు వస్తుండగా నా యొక్క ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. దస్తావేజు నెంబర్లు 3816, 3817, 3818, 3819, 3820, 3821, 3822, 3823, 3824, 3825, 3826, తేది.26-08-2020, SRO ద్వారకాతిరుమల గల ఒరిజినల్ దస్తావేజులు ఎవరికైనా దొరికిన ఎడల ఈక్రింది అడ్రసుకు తెలియపర్చవలెను.

యర్రంశెట్టి రామ రంగారావు
S/o. అరవాలు, 1వ వార్డు,
డో.నెం. 1-6, భోగేపల్లి గ్రామం
వీరవాసరం మండలం, పశ్చిమగోదావరి జిల్లా
సెల్: 9550457999

మహారాజశ్రీ ప్రిన్సిపల్ 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. No. 24/2022 in O.S. No. 312/2021

Decree Holder:
Annamreddi Subbarao
AND
Judgement Debtor: Boddu Nethiyya

పై నెంబరు డిక్రీ బాకీని గాను ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి వేలం నిమిత్తం ది. 21-08-2023వ వాయిదా వేయనైనది. కావున కావలసినవారు ది.21-08-2023వ ఉదయం గం॥10:30 ని॥లకు పై కోర్టుకు వచ్చి పాట పాడుకొని తెలుసుకొని పాడుకొనవచ్చును.

schedule

West Godavari District, Tadepalligudem Sub Registrar, Tadepalligudem Mandal, Pullayigudem Gram Panchayat area, H/o. Apparaopeta, Pullayigudem Village, R.S.No. 511 Near by D.No. 2-63 to an extent of 145 Sq. Yards of Site and RCC Roof Building therein within the following Boundaries.
East: Pedamurthi Venkateswararao Building. **South:** Dirsipo Polayya Building. **West:** Main Road. **North:** Panchayat Cement Road.
Within the above boundaries an extent of 145 Sq. Yards of site and RCC roof building with all easement rights.
D.H.R. Valeu : Rs. 4,00,000/-
Amin Value : Rs.10,00,000/-
There are no encumbrance on the schedule property as per E.C.

KUSULURI SIVA RAMA KRISHNA
Advocate for D.H.R
Tadepalligudem, Tadepalligudem
31-7-23. Cell: 99490 760266

మహారాజశ్రీ అమలాపురం 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

M.V.O.P. 21/2022

Between:
గెల్లి కృష్ణ @ పేతురు ...పిటీషనర్
మరియు
గేదెల అజయ్‌కుమార్ @ అజయ్ @ చోటు మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్

R-1: గేదెల అజయ్‌కుమార్ @ అజయ్ @ చోటు, S/o. వీర రాఘవులు, డో.నెం. 25-9-80, శివరావుపేట, Near డి.ఎన్.ఆర్. కాలేజ్, గొల్లవానితిప్ప, భీమవరం టౌన్, పిన్‌కోడ్ - 534230.

పై నెంబరు కేసులో మీ హాజరు నిమిత్తం ది. 07-08-2023వ తేదీన శ్రీ కోర్టు వారు వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు ఉన్న ఎడల తెలియపర్చవలెను.

వాయిదా: ది. 07-8-2023
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
నందేపు చిన వెంకటేశ్వరరావు
కుంచే శ్రీనివాసరావు
అడ్వకేట్స్, అమలాపురం
సెల్: 9885464893

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ వలబోజు లక్ష్మణరావు, తండ్రి: అంజనేయులు, డో.నెం. 1-11, అంగరపల్లి గ్రామం, పెదపాడు మండలం, ఏలూరు గ్రామం వారి యొక్క సూచనల మేరకు ఈ దిగువ తెలియచేయునది ఏమనగా... నా క్లయింట్ సత్రంపాడు ఎస్.బి.ఐ. కాలనీ నుండి సత్రంపాడు చింత చెట్టు సెంటరుకు జిరాక్సు నిమిత్తం జిరాక్సు సెంటరుకు వెళ్ళుచుండగా మార్గమధ్యంలో ఒరిజినల్ దస్తావేజులు నెం. 7294/1984, ఎస్.ఆర్.ఓ. ఏలూరు గల దస్తావేజులు పోయినవి.

దస్తావేజు వివరములు: తూర్పు: వే రోడ్డు. పశ్చిమ: పైడి రోడ్డు. దక్షిణం: వెంకటేశ్వరరావు గారి స్థలం. ఉత్తరం: మద్దిపాటి రామారావు స్థలం. పైన తెలిపిన దస్తావేజులు ఎవరికైనా దొరికిన ఎడల వాటి సమాచారాన్ని తెలిపిన తగిన బహుమతి ఇవ్వబడును. సదరు దస్తావేజుపై ఎవరైనా లావాదేవీలు జరిపిన ఎడల అవి చెల్లనేరవు, అంతేకాక లావాదేవీలు జరిపిన వారిపై సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకోబడును.

సి.వి.శ్రీనివాస శాస్త్రి
అడ్వకేట్, కండ్రికగూడెం, ఏలూరు.
సెల్: 98482 73389

In the Court of The Principal Senior Civil Judge at Kakinada

H.M.O.P. No. 326/2022

Between:
Ravu Venkata Satya Sita Jyothi Swaroopa ...Petitioner
AND
Dr. Kotagiri Butchiah Rayanam and another ...Respondents

To: R-2: Vasakaraia Anusha, C/o. Dr. Kotagiri Butchaiah Rayanam, aged 34 years R/o. H.No. 10-6-1384, Revenue Ward No. 13, School Road Ending Point, Seshadri Nagar, Jangareddygudem, W.G.District.

పై నెంబరు పిటీషనర్ పిటీషనర్, 2వ రెస్పాండెంట్ అయిన మీపై వివాహము రద్దుచేయవలసిన కోరుతూ పై పిటీషన్‌ను దాఖలు చేయనైనది. సదరు పిటీషనులో 2వ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టు వారు నోటీసు ఇచ్చియుండగా మీరు ఉద్దేశ్యపూర్వకంగా నోటీసులు తీసుకొనకుండా తిరస్కరించినందున శ్రీ కోర్టు వారు పేపరు నోటీసు ఇవ్వాలని ఆదేశించారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.23-8-2023వ తేదీన వాయిదా వేసినారు. కావున మీరు ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు ఏమైనా ఉన్న తెలియపర్చవలెను. లేనిచో మీ గైర్హాజరుపై ఈ పిటీషను ఏకపక్షముగా విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
మేడపాటి ధర్మారెడ్డి
ఎ.యు.వి.స్వామి, అడ్వకేట్స్,
కాకినాడ. సెల్: 80995 05050

మహారాజశ్రీ 7వ అదనపు జిల్లా జడ్జి పశ్చిమ గోదావరి జిల్లా :: ఏలూరు

ఐ.ఎ.నెం. 530/2023
ఐ.ఎ.నెం. 191/2023
ఓ.యస్.నెం. 26/2010

టిటీషన్:
తంగెళ్ళ వెంకట రాంబాబు మరియొక్కరు ...పిటీషనర్లు /వాదులు
మరియు
ఉప్పాల కళ్యాణి వగైరాలు ...రెస్పాండెంట్లు

పిటీషనర్లు దాఖలు చేసిన పటిషన్

పై నెంబరు గల పిటీషనులో రెస్పాండెంట్లు 15 మరియు 16 వారలు అయిన 15 రాయంకుల సత్యవతి, భర్త: సోమనాథ్ మరియు 16 రాయంకుల శ్రీహరి, తండ్రి: సోమనాథ్, డో.నెం. 3-354, దర్భాగూడెం, లింగపాలెం మండలం, ఏలూరు జిల్లా వారికి పై కోర్టులో ది.16-08-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి తమ ఆక్షేపణలు తెలుపవలెను. లేని ఎడల సదరు పిటీషను ఏకపక్షముగా విచారణ చేయుదురని తెలియపర్చుచున్నాము.

ఆవుల జగన్మోహనరావు
పుప్పాల రామకృష్ణ
ఏలూరు, అడ్వకేట్స్,
1-8-23. ఏలూరు.

NOTICE

In The Court Of The Senior Civil Judge :: Tadepalligudem

I.A.No. 709/2021
in A.S.No. 3/2011

Between:
1) Edupalli Rama Rao (Died)
2) Edupalli Srikanth ...Appellants
AND
1) Edupalli Achyuta Ramayya (Died)
2) Edupalli Durga Rao and Others ...Respondents

TO: Respondents No. 4 to 7:
4) Yandrapu Durgavathi, W/o. Satyanarayana, Age 66, Hindu, Female, House Wife, Yagarlapalli, Tadepalligudem TPG PJCJC.
5) Maradani Santhi, W/o. Kiran Kumar, Age 49, Hindu, Female, Husband's Protection, Veerammakunta, Pedapadu Mandal, Eluru PJCJC.
7) Edupalli Rajesh, S/o. Achutaramayya, Age 49, Hindu, Male, Business, D.No. Nill, New House, Behind Gamini Function Plaza, Ramachandrao Peta, Tadepalligudem TPG PJCJC.

Please take notice that the above A.S. is filed by the appellants against the respondents. The matter is posted for the appearance of the above 4 to 7 Respondents on Dt. 11-08-2023 from 10:30 A.M. onwards, on which day you may appear in person or through your advocate and file your objections /pleadings if any. Otherwise the matter will be adjucate according to law in your absence.

G.SYAMA PRASAD MUKHERJEE
N.SURYA MANI
Tadepalligudem, Advocates,
31-7-23. Tadepalligudem.

విఒఎల సమస్యలు పరిష్కరించాలి

తణుకు రూరల్ : విఒఎలకు పాదయాత్రలో జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పి.వి.ప్రతాప్, సీఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అడ్డగర్ల అజయకుమార్ డిమాండ్ చేశారు. స్థానిక అమరవీరుల భవనంలో విఒఎల జీవనార్థ్‌లో భాగంగా యూనియన్ అధ్యక్షులు అడపా నిర్మలాదేవి అధ్యక్షతన మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్, అజయకుమార్ మాట్లాడుతూ విఒఎల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తణుకు మండల అధ్యక్ష, కార్యదర్శులు వాకలపూడి రత్నం, మాకినీడి ఆదిలక్ష్మి, ఆకుల రాజేశ్వరి, గుత్తుల పార్వతి, పితాని మహాలక్ష్మి, లీలావతి, ధనలక్ష్మి పాల్గొన్నారు.

భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

తణుకురూరల్ :భవన నిర్మాణ కార్మికులకు సంజీవని వంటి సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేస్తున్న వైసిపి ప్రభుత్వంపై దండయాత్రకు సిద్ధం కావాలని వేల్పూరు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు బళ్ల విసవీరభద్రరావు పిలుపునిచ్చారు. వేల్పూరు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం స్థానిక పార్వతీదేవి ఆలయ ప్రాంగణంలో యర్ర మల్లికార్జునరావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరభద్రరావు మాట్లాడుతూ భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించి పెండింగులో ఉన్న క్లెయిమ్‌లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

జీవన ఎరువులతో మంచి దిగుబడులు

ఉండి :ప్రస్తుత వ్యవసాయ రంగంలో రసాయనిక ఎరువుల వినియోగం అధికంగా ఉందని, దీంతో పెట్టుబడి అధికమవ్వడమే కాకుండా పర్యావరణ కాలుష్యం పెరుగుతుందని, జీవన ఎరువుల వినియోగం వల్ల పెట్టుబడి ఆదా అవుతుందని కెవికె ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎన్.మల్లికార్జునరావు, సేద్య విభాగం శాస్త్రవేత్త డాక్టర్ పి.వినయలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జీవన ఎరువుల గురించి పూర్తిగా తెలుసుకోవాలంటే రైతులు కృషి విజ్ఞాన కేంద్రాన్ని సంప్రదించాలని తెలిపారు.

గ్రామాల్లో మౌలిక సదుపాయాలు

ప్రజాశక్తి - నరసాపురం టౌన్

గ్రామాల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని ప్రభుత్వ చీఫ్ విప్, ఎంఎల్ఎ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి మైలబత్తుల సోని అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ పంచాయతీ సర్పంచులు అధికారులను సమన్వయం చేసుకొని వచ్చిన నిధులను సకాలంలో ఉపయోగించుకోవాలన్నారు. మారుమూల ప్రాంతాలకు సైతం స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టామని తెలిపారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ పరిశీలన

ప్రజాశక్తి - భీమవరం రూరల్

పట్టణంలోని బుధవారం మార్కెట్‌లో రూ.5.58 కోట్లతో నిర్మించిన విద్యుత్ జిఐఎస్ సబ్‌స్టేషన్‌ను ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ మంగళవారం పరిశీలించారు. త్వరలోనే ఈ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆయనతో పాటు విద్యుత్ శాఖ ఎడిఇ రాజగోపాల్‌చౌదరి, పట్టణ కన్వీనర్ తోట భోగయ్య, జెసిఎస్ ఇన్‌ఛార్జ్ చెల్లబోయిన సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

పశువులకు వ్యాక్సిన్లు

ప్రజాశక్తి - పోడూరు

మండలంలోని వరద ప్రభావిత ప్రాంతం వద్దిపర్రులో పశువులకు పశువైద్య సంచార శాఖ తరఫున గోపాల మిత్రలు మంగళవారం వ్యాక్సిన్లు వేశారు. వరద నీరు వల్ల పశువులు పాకల వద్ద ఉన్న మట్టి మేత లేక కలుషిత నీటిలో నడుచుకుంటూ వెళ్లి వ్యాక్సిన్లు వేశారు. ఈ కార్యక్రమంలో ఎహెచ్ఎ సుస్మిత, గోపాలమిత్రలు రావి నరసింహమూర్తి, రాపాక సుబ్బారావు పాల్గొన్నారు.